క్లుప్తంగా

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు స్పాట్ అడ్మిషన్లు

త్రిపురారం : తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందేందుకు ప్రభుత్వం డిసెంబర్ 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఉమ్మడి సైదిరెడ్డి, సహాయ కో ఆర్డినేటర్ మాలోతు దశరథ నాయక్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి అడ్మిషన్ కోసం రికార్డు షీట్, ఆధార్ కార్డు, పాస్ ఫొటో, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలు, ఇంటర్మీడియట్ కోసం పదో తరగతి పాస్ మెమో, టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలతో రావాలన్నారు. ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందాలనుకుంటే చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9849573645, 8555917912 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎస్టీ గురుకుల విద్యార్థినులు


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మిర్యాలగూడ : మండల పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావణి, అంజలిలు మహబూబ్‌నగర్ జడ్చర్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అండర్-19 విభాగంలో పాల్గొని ప్రతిభ చాటి షీల్డ్, ప్రశంస పత్రం గెలుచుకోని తెలంగాణ జట్టు తరుపున జాతీయ స్థాయిలో చోటు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, కోచ్ దాస్, పీడీ సునీత, పీఈటీ నాగమణి, అభినందించారు.

రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఆదర్శ విద్యార్థులు

డిండి : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ పరీక్ష పోటీల్లో పాల్గొన్న మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకట రమణారెడ్డి జె. హర్షవర్ధన్‌రెడ్డి, కె.భగవంత్, ఏ.సిరి జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని అందుకున్నారు. డిండి విద్యార్థులు రాష్ట్రస్థాయియి చెకుముకి పోటీలకు ఎంపిక కావడంపై ఉపధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు అభినందించారు.

వీధి కుక్కల కట్టడికి చర్యలు

కొండమల్లేపల్లి : పట్టణంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. గురువారం కుక్కలు పట్టే వారిని రప్పించి సుమారు 110 కుక్కలను పట్టుకొని నాగర్‌కర్నూల్ జిల్లా సిద్ధాపురం అటవీ ప్రాంతంలో వదిలేసినట్లు పంచాయతీ కార్యదర్శి డాకునాయక్ తెలిపారు. ఇందకుగాను ఒక కుక్కకు రూ.250 చొప్పున ఒప్పందం కుదిరినట్లు ఆయన తెలిపారు. అలాగే కొండమల్లేపల్లిలో కోతుల కట్టడికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

దుప్పట్లు పంపిణీ

హాలియా : పట్టణంలోని మానసిక వికలాంగ పిల్లలు, అనాథలు, యాచకులకు అనుముల మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తమ వంతుగా చేయూతనందించారు. గురువారం హాలియా పట్టణంలో అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయంలో నివాసం ఉంటున్న అనాథ, మానసిక పిల్లలు, పట్టణంలోని యాచకులుగా తిరుగుతున్న అనాథలకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు యుగేందర్‌రెడ్డి, జవ్వాజి వెంకటేశం, నూకల హన్మిరెడ్డి, పుల్లారెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు మేదరి పరంధ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే బోనస్

మిర్యాలగూడ : రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్‌యార్డులో, పీఏసీఎస్ సెంటర్లలో అమ్మిన ప్రతి రైతుకు క్వింటాకు మద్దతు ధరతోపాటు రూ.500బోనస్ అందిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి ఇ.వెంకటేశం అన్నారు. గురువారం ఆయన స్థానిక మార్కెట్‌యార్డులో మాట్లాడారు. అవంతీపురం మార్కెట్‌యార్డులో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.టార్పాలిన్లు, ప్యాడీక్లీనర్స్, వేయింగ్ స్కేల్స్, తాగునీరు, రాత్రి సమయంలో లైట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, మధుబాబు, శ్రీహరి, సుజాత, రమా, చెన్నానాయక్, పురం రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళి


మిర్యాలగూడ : పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


దేవరకొండ : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పూలే ఎనలేని కృషిచేశారని, విద్యను అందరికీ అందే విధంగా పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, ఆకారపు గోపాల్, వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖాదర్, గాలిబ్, రాజేష్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పూలే వర్ధంతిలో పుస్తక ప్రదర్శన

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌లో గురువారం మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక, సమూహా రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి బా పూలే, సావిత్రీబాయి పూలే పుస్తకాలును ప్రదర్శించారు. ఈ సందర్భంగా జేవీవీ ప్రతినిధి కొండల్ రెడ్డి మూఢనమ్మకాలపై ప్రదర్శించారు. హాస్టల్ వార్డెన్ కవిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు, సమూహ రైటర్స్ ఫోరం నాయకులు ప్రభాకర్, జేవీవీ ప్రతినిధులు సుదర్శన్, తదితరులున్నారు.

అలుపెరగని పోరాటయోధుడు పూలే

అలుపెరుగని పోరాటయోధుడు మహాత్మాజ్యోతిబా పూలే అని పలువురు బీసీ సంఘాల నేతలు అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులోని పూలే భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు శ్రీనివాస్, జయరాజు, సైదులు, సైదులు, ఈశ్వరాచారి, శ్రీనివాస్ యాదవ్, వెంకయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, యాదగిరి, హనుమాన్‌నాయక్, సందీప్, దానిస్, సైదులు, సర్దార్ తదితరులు ఉన్నారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం, బీసీ యువజన సంఘం, అంబేడ్కర్ యువజన సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో, నేజాతీ స్కూల్‌లో జ్యోతిబా పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రజుమంలో ఆయా సంఘాల నా యకులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు పూలే కృషి

సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లలితహతిరాం నాయక్, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ యాదవ్, వీరానాయక్, ప్రకాశ్‌నాయక్, సైదానాయక్, శ్రీను, నాగు, వినోద్‌నాయక్, ఫయాజ్, కృష్ణానాయక్ తదితరులున్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ అర్బన్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవలు చిరస్మరనీయం అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకన్న అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎండీ.సయ్యద్, లింగానాయక్, సుందర్, సుధాకర్, సైదులు, గోపా, వినోద్, శివాజి పాల్గొన్నారు.

పూలే జీవితం ఆదర్శనీయం

దేవరకొండ : మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.గురువారం పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళీ, భాషానాయక్, శ్రీను ,శారద, సైదులు, వెంకటేష్, నాగయ్య, సత్యం, మోతీలాల్ పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమకారుడు జ్యోతిబా పూలే

హాలియా : దేశంలోనే మొట్ట మొదటి సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిబా పూలే అని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ అన్నారు. గురువారం మండలం లోని నాయుడుపాలెంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ మేగావత్ మంగ్యానాయక్, రమేష్, శంకర్‌నాయక్, సోనీ, అనూష, నేహా పాల్గొన్నారు.

పెద్దవూర : మండలకేంద్రంలోని కూడలిలో మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు పులిమాల కృష్ణారావు,ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున, ఉద్యమకారులు ముత్యాలు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవినాయక్, ముదిరాజ్ సంఘ నాయకులు ఈద వెంకన్న, రవి, మధు, మధుసూదన్ పాల్గొన్నారు.


పెద్దవూర : జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


మిర్యాలగూడ : దామరచర్లలో..


మిర్యాలగూడ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


మిర్యాలగూడ టౌన్: బీఆర్ఎస్ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాస్కర్‌రావు


మిర్యాలగూడ టౌన్ : మహాత్మాజ్యోతి బా పూలే భవనంలో..


మిర్యాలగూడ అర్బన్ : నివాళులర్పిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


చింతపల్లి కేజీబీవీలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి(చింతపల్లి) : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ప్రజాపాలన వియోజిత్సవ సంబరాల్లో భాగంగా గురువారం ఆయన మాల్ మార్కెట్ యార్డును సందర్శించి యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ దుకాణాలను ప్రారంభించారు. అలాగే మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. అనంతరం చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి, సిరాజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, భవానిపవన్‌కుమార్, రవినాయక్, నాగభూషణం, వెంకటయ్యగౌడ్, నర్సిరెడ్డి, కొండల్‌యాదవ్, నర్సింహా, హరినాయక్, మాస భాస్కర్, గోవర్దన్, యాదిగౌడ్, వెంకట్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మణ్, గోపాల్, యాదగిరి, రవీంద్రగౌడ్, రాజేష్, శ్రీను, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ సారపు సదానందం, శ్రీనివాస్, నర్సింహా, యాదయ్య, జితేందర్‌రెడ్డి, శ్రీశైలం, ముజాఫర్, హన్మానాయక్, ఖలీల్, జంగయ్య పాల్గొన్నారు

విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే భోజనం

చింతపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజన నాణ్యతను విద్యార్థినులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వంటలు వండాలని సూచించారు.

వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


కేజీబీవీలో వంట సరుకులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

త్రిపురారం : వంట పరిసరాలు, పాత్రలు, వంటకు ఉపయోగించే సరుకులు పరిశుభ్రంగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ, తెలంగాణ మోడల్ స్కూళ్లలోని హాస్టళ్లను అకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మండల కేంద్రంలో త్రిపురారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పరిశీలన కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ.. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కాంటా పూర్తయిన రైతులకు సకాలంలో డబ్బులు వస్తున్నాయా అని కొనుగోలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో కొనుగోళ్లు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంటా పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కుటుంబ సమగ్ర సర్వే ఫారాల డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా సమగ్రంగా ఆన్‌లైన్ పూర్తయ్యే విధంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సర్వే పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఎంపీడీఓ విజయ కుమారి, ఎంఈఓ రవి నాయక్, ఎంపీఓ శ్యామల, సీఈఓ నర్సయ్య, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, ఎంపీఓ సుధీర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. గురువారం ఆయన మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు విద్యార్థులకు మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు, రాగి జావాను, తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలని లేకుంటే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కొర్రకృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, తావుర్యా, ముంతాజ్‌బేగం, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మీ, అశ్విని, స్పందన, రాణి, వెంకటరమణరెడ్డి, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మీ తదితరులు ఉన్నారు.

సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ


త్రిపురారం : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దేవరకొండ : డిసెంబర్ 2నుంచి 4వ తేదీ వరకు మిర్యాలగూడలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య పిలుపునిచ్చారు.గురువారం దేవరకొండలో ఇందుకు సంబంధించిన వాల్ పోల్‌స్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన సీపీఎం నిరంతరం ఉద్యమిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కంబాలపల్లి ఆనంద్, నాగటి నాగరాజు, రాములు, కృష్ణయ్య, బిజిలి లింగయ్య, పర్వత్‌రెడ్డి, శ్రీను, బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : డిసెంబర్ 2,3,4 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్‌ను గురువారం మండలకేంద్రంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి ఆవిష్కరించి మాట్లాడారు. పేద ప్రజలకు అండదండ కమ్యూనిస్టు పార్టీలేన న్నారు. ఎర్రజెండాను ఆదరించి ప్రజాపోరాటాలను బలపర్చాలని కోరారు. మండలకేంద్రంలో ఇంటింటి తిరిగి సమస్యలను అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్, మండల కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, సర్వయ్య, చంద్రయ్య, లాలయ్య , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : మిర్యాలగూడ పట్టణంలో డిసెంబర్ 2, 3, 4వ తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో ఎన్నెస్పీ క్యాంపు ఆవరణలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను, చందనబోయిన లక్ష్మయ్య, చందనబోయిన రామచంద్రు, కోప్పు వెంకన్న, చందనబోయిన సోమయ్య, గోగుల ఇద్దయ్య, అన్నెపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణకు కరాటే దోహదం


నీలాయిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో కరాటే శిక్షణను పరిశీలిస్తున్న ఎంఈఓ రవి నాయక్

త్రిపురారం : బాలికల స్వరక్షణకు కరాటే శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని త్రిపురారం ఎంఈఓ రవి నాయక్ అన్నారు. బుధవారం నీలాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న కరాటే శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవి నాయక్ మట్లాడుతూ.. నవంబర్ 14 నుంచి ఫిబ్రవరి 13వరకు ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు ఉచిత కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరాటే శిక్షణ వల్ల విద్యార్థులకు ఆత్మ రక్షణ, మరియు ఆత్మ విశ్వాసం పెంపొందడంతో పాటుగా శారీరక మానసిక ఏదుగుదలకు తోడ్పతుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు గంగాదర్ రావు, కరాటే మాస్టర్ రమేష్, ఉపాధ్యాయులు సైదా, వెంకన్న, విజయ్ కుమార్, కిరణ్, అండాలు, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఆలగడపను మండలంగా ఏర్పాటు చేయాలని ధర్నా


ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ : అన్ని సౌకర్యాలు ఉన్న ఆలగడపను ప్రభుత్వం నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బుధవారం రాత్రి వారు గ్రామంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. త్వరలో కొత్త నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో జనాభా బాగా పెరిగిందని, యాదాద్రి పవర్ ప్లాంట్ పెరిగితే మరింత జనాభా పెరిగే అవకాశం ఉన్నందున అవన్నీ దృష్టిలో పెట్టుకొని అన్ని వనరులు, సౌకర్యాలు ఉన్న ఆలగడపను మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో ఇప్పటికే పశువుల సంత, వ్యవసాయ మార్కెట్, మిషన్ భగీరథ ప్లాంట్, గిరిజన ప్రభుత్వ కళాశాల, త్వరలో న్యాయస్థానం, రవాణాశాఖ ఏర్పటు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ భూమి కావాల్సినంత ఉందని పేర్కొన్నారు. కావునా ప్రభుత్వం స్పందించి ఆలగడపను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళాజాతా ప్రదర్శన


కొప్పోలులో కళాజాతా ప్రదర్శన

దేవరకొండ : ప్రజా పాలనపై దేవరకొండ మండలంలో గురువారం కళాకారులు కళాజాతా నిర్వహించారు. మండల పరిధిలోని తాటికోల్, కొండభీమనపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు, ఆరు గ్యారంటీల అమలుపై కళాకారులు కళాజాతా ద్వార అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కళాజాతా బృందం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డానియల్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కళాజాతా కళాకారులు వేముల పుష్పలత, లతీఫ్, వసంత, జానకమ్మ, ధనశేఖర్, వెంకన్న, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తెలంగాణా సాంస్కృతిక సారథి జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో గురువారం కొప్పోలు గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా సంవత్సరకాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాబృందం వివరించింది. ఈ కార్యక్రమంలో కళాకారులు వీరప్రతాప్, మల్లిక కత్తుల శంకర్, నాగిళ్ల కొండల్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాయు కాలుష్య నివారణకు బయో మైనింగ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ శివారులో గల డంపింగ్ యార్డులో చెత్తను బయోమైనింగ్ పద్ధతిని అవలంభించాయి కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలను తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. గురువారం స్థానిక చాంబర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ బయోమైనింగ్ పద్ధతిని తెలియజేసేందుకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరున్నర ఎకరాల్లో డంపింగ్ యార్డు సరిపోకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు డంపింగ్ యార్డు కోసం 20ఎకరాలు కావాలని కలెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం నాటికి నేటికీ ఇళ్ల చాల పెరిగాయన్నారు. పట్టణంలో వైద్యులు వైద్య వ్యర్థాలను మున్సిపల్ చెత్త రోడ్లపై వాహనాల్లో వేయవద్దన్నారు. వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు బయో వేస్ట్‌ను సేకరించే వాహనాల్లో వేయాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆదర్శ రైతులను విధుల్లోకి తీసుకోవాలని వినతి


జానారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆదర్శ రైతులు

త్రిపురారం : ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా విధులు నిర్వర్తించిన ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సాగర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఆదర్శ రైతులు బుధవారం సాగర్‌లో మాజీ మంత్రి జానారెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేసిన ఆదర్శ రైతులను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అకారణంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో గ్రామాల్లో పని చేసిన ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆదర్శ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జానారెడ్డి తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల ఆదర్శ రైతు సంఘం అధ్యక్షుడు మేడ సంతోష్ రెడ్డి, వెంకట్రాం, సుక్య పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలి


సిబ్బందితో డిప్యూటీ ఆర్ఎం శివశంకర్

దేవరకొండ : ఆర్టీసీ అభివృద్ధికి ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా పాటుపడాలని డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ అన్నారు. గురువారం దేవరకొండ డిపోలో కార్తీకమాసం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఉద్యోగులు, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ సేవలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కార్మికులు, ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రమేశ్, నర్సింహులు, పడాల సైదులు, కృష్ణయ్య, సమద్, పాపరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది వేడుకలను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

కొండమల్లేపల్లి : సీపీఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రం నిర్వహించిన కౌన్సిల్‌సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వంద సంవత్సరాల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సీపీఐ ప్రముఖ పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, శ్రీను, సోమ్లానాయక్, చరణ్‌రెడ్డి, మల్లాచారి, వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.